# కృష్ణా జలాల్లో వాటా తేల్చండి

- మోడీని అడగాలంటూ బిజెపి నేతలపై కెసిఆర్ ఆగ్రహం
- పాలమూరుకు కాంగ్రెస్ చేసిందేంటి?
- ముదిరాజ్‌లు, మత్స్యకారులకు చేపలపై హక్కులు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నార్లపూర్ పంపుహౌజ్ ప్రారంభం



**ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో**

బిజెపి నేతలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేసిన సిఎం కెసిఆర్, అనంతరం సింగోటం క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన భారీ బహిరంగసభలో మాట్లాడారు. 'బస్సులో వస్తున్న సమయంలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు బిజెపి జెండా పట్టుకొని బస్సుకు అడ్డం వచ్చారు, ఏం తప్పు చేశాను నేను. ఏం మోసం చేశాం. నేను ఒక్క మాట అడుగుతున్నా బిజెపి బిడ్డలను. కృష్ణానదిలో వాటా తేల్చమని ప్రధాని మోడీని కోరాం. విశ్వగురువు అని చెప్పుకునే ప్రధాని, మా అంత సిపాయిలు లేరనే బిజెపి, ఇక్కడ పెద్ద పెద్ద ఫోజులు కొట్టే నాయకులు మహబూబ్‌నగర్‌లో ఉన్నారు. వాటా తేల్చేందుకు పదేండ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు రెండు రాష్ట్రాలకు నీళ్లు పంచమని లేఖ రాయించాలి. తెలంగాణ వచ్చాక రిజర్వాయర్లు ఎక్కడ కట్టాలని ఆలోచన చేశాం. గుట్టల మధ్య కట్టాలని నిర్ణయించాం. ఇవాళ పంపులు, రిజర్వాయర్లు పూర్తయ్యాయి. కాలువలు తవ్వాల్సి ఉంది. నెట్టెంపాడు, జూరాల, బీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసుకున్నాం. పాలమూరు-రంగారెడ్డి ఎట్టకేలకు పూర్తి చేసుకున్నాం. ఆంధ్రా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. మీ నీళ్లు మాకు అవసరం లేదు. మా వాటా మాకు చెబితే.. దాని ప్రకారం తీసుకొని బతుకుతం తప్పా.. మరొకటి లేదు. బిజెపి నాయకులకు సిగ్గుంటే.. ప్రధానమంత్రి వద్దకు పోయి కృష్ణా వాటా తేల్చాలని పోరాటం చేయాల్సింది పోయి.. కెసిఆర్‌కు జెండాలు పట్టుకొని అడ్డం వస్తారా? నా వెంట లక్షల మంది ఉన్నరు. ఆకలితో ఉన్నం. వలసలు పోయినోళ్లం. ఆగమైనోళ్లం కాబట్టి.. ఇప్పుడిప్పుడే మొఖాలు తెల్లబడుతున్నయ్. రైతుబంధు, బీమా పెట్టుకున్నాం. 24 గంటల ఉచిత కరెంటు పెట్టుకున్నాం. సామాన్యులకు పెన్షన్లు పెంచుకుంటున్నాం. మొదట యుద్ధం చేసింది కరెంటు, నీళ్ల మీద. విజయం సాధించాం. అద్భుతంగా నల్లగొండ జిల్లాలో వచ్చే నాలుగు మెగావాట్ల పవర్ వస్తే సర్‌ప్లస్ స్టేట్ అవుతుంది. మనకు కరెంటు కొరత ఉండదని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా శ్రీశైలం నుంచి నీటిని తీసుకొని బ్రహ్మాండంగా హైదరాబాద్ నగరంతో పాటు యావత్ రాష్ట్రంలో గిరిజనులు, ఆదివాసులు ఉండే గూడెలు, తండాల్లో కూడా ప్రతి ఇంటికి నల్లాలు పెట్టి నీరు ఇస్తున్నాం. ప్రాణాలను అడ్డం పెట్టి.. చావునోట్లో తలబెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తర్వాత కరెంటు, మంచినీళ్ల సమస్యలు పరిష్కరించుకుంటూ పేదలు, వృద్ధులను కాపాడుకుంటున్నాం' అని సిఎం కెసిఆర్ అన్నారు.

**ఆర్‌డిఎస్‌ను ఆంధ్రా పాలకులే నాశనం చేశారు**

తెలంగాణ సరిహద్దులో ఉన్న ఆర్‌టిఎస్‌ను ఆంధ్రా పాలకులే నాశనం చేశారని ముఖ్యమంత్రి కెసిఆర్ విమర్శించారు. 1954లో ఆర్‌డిఎస్ కట్టారు.. తెలంగాణ ఉద్యమంలో నేను అలంపూర్ వద్ద మొట్టమొదట పాదయాత్ర చేశాను. ఆంధ్రాలో ఉన్న నాయకులు కెసిఆర్ ఒత్తిడికి తలొగ్గి ఆర్‌డిఎస్ తూములు మూసివేస్తే మళ్లీ బాంబులు పెట్టి ఆర్‌డిఎస్ బద్దలు కొడుతామని చెప్పారు. సుంకేశల బ్యారేజ్ రాజ్ వద్ద ఉన్న నాకు రక్తం మరిగింది. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని హెచ్చరించాను. నువ్వు ఆర్‌డిఎస్ తూములు బద్దలు కొట్టడం కాదు.. అక్కడ అడుగు పెడితే.. సుంకేశల బ్యారేజ్‌ను 100 బాంబులు పెట్టి లేపేస్తానని హెచ్చరించానని కెసిఆర్ గుర్తు చేశారు. ఒకప్పుడు పాలమూరు బిడ్డ హైదరాబాద్‌లో అడ్డా కూలీ. కానీ ఇవాళ పాలమూరుకు పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలు వస్తున్నారు. స్థానికులు ఇక్కడే తమ పొలాల్లో పనిచేసుకుంటున్న వ్యవసాయధారులని అన్నారు. మనకు రావాల్సిన వాటాలు లెక్కలు కట్టుకుని మూడు పెద్ద ప్రాజెక్టులు చేపట్టాం. కాళేశ్వరం, సీతారామ, పాలమూరు ఎత్తిపోతల.. ఈమూడు పూర్తయితే తెలంగాణ వజ్రం తునకలా తయారై దేశానికే అన్నం పెడుతాం. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాళేశ్వరం పూర్తి చేసుకున్నాం. సీతారామ పనులు చకచక జరుగుతున్నాయి. పాలమూరు ఎత్తిపోతల కూడా మూడు నాలుగేండ్ల కిందనే పూర్తయితుండే. కానీ మహబూబ్‌నగర్‌లో ఉండే గత్తర బిత్తర నాయకులు అడ్డుకున్నారు.

**కొల్లాపూర్‌కు వరాల జల్లు**

కొల్లాపూర్ పట్టణానికి మంజూరు చేసిన ప్రత్యేక ఫండ్‌తో బ్రహ్మాండంగా మిగిలిన పనులన్నీ చేయాలని కోరుతున్నానని కేసీఆర్ తెలిపారు. కొల్లాపూర్‌కు ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంజూరు చేస్తాం. రెండు, మూడు లిఫ్ట్‌లు అడిగారు. జిల్‌దార్ తిప్ప లిఫ్ట్, బాచారం హై లెవల్ కెనాల్, పసుపుల బ్రాంచ్ కెనాల్ వైడనింగ్, లైనింగ్, మల్లేశ్వరం మినీ లిఫ్ట్ కావాలని అడిగారు. అధికారుల చేత సర్వే చేయించి తప్పకుండా మంజూరు చేస్తాను. రూ. 10 కోట్లతో బోడగట్టు చెక్ డ్యామ్‌కు ఆదివారమే జీవో ఇస్తాం. కొల్లాపూర్ వెనుకబడ్డ నియోజకవర్గం కాబట్టి.. ఈ రోజు ప్రకటిస్తున్నాను. సర్పంచ్‌లకు తీపి కబురు చెబుతున్నాను. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ. 15 లక్షల చొప్పున ప్రత్యేక ఫండ్ మంజూరు చేస్తున్నాను. మహబూబ్‌నగర్ పట్టణంలో కూడా జేఎన్‌టీయూ ద్వారా ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. ఈ బహిరంగసభకు కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించగా మంత్రులు వి.శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పి. సబితాఇంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సాగునీటి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ సి. మురళీధర్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ ఊపిరి తీసుకున్న రోజు

- గవర్నర్ డాక్టర్ తమిళిసై

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

పూర్వ హైదరాబాద్ సంస్థానం ఊపిరి తీసుకున్న రోజు హైదరాబాద్ లిబరేషన్ డే అని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ, మరఠ్వాడ, హైదరాబాద్- కర్ణాటక ప్రాంతాలకు స్వేచ్ఛ కోసం పోరాడుతూనే ఉన్నాయని గుర్తుచేశారు. 1948 సెప్టెంబర్ 17న ఈ ప్రాంతాలు విముక్తమయ్యాయని తెలిపారు. ఆ స్వేచ్ఛ కోసం పోరాడిన వారిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

## శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్

- మంత్రి కెటిఆర్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు మూడు రోజుల పర్యటన కోసం వచ్చిన 250 మంది రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులతో కెటిఆర్ శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లలో చేపట్టిన ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను వివరించారు. విద్యుత్, తాగునీటి సరఫరా సంక్షోభాలను అధిగమించినట్టు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో ఐటీ, ఐటీఅనుబంధ రంగాలు, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్టు వెల్లడించారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో వరసగా రెండోసారి బెంగుళూరు నగరాన్ని హైదరాబాద్ దాటేసిందనీ, ఐటీ ఎగుమతులు, వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గుర్తుచేశారు. బుల్లెట్ ట్రైన్ కన్నా తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మహారాష్ట్ర ప్రతినిధులు ప్రశంసించారు.

## పార్టీ సభ్యులకు ఇన్సూరెన్స్

- పద్మాదేవేందర్ రెడ్డి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

దేశంలో ఏ రాజకీయ పార్టీ అమలు చేయని విధంగా సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ సభ్యులకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాలకు శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొమ్మిదేండ్లుగా ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది పార్టీ సభ్యుల కుటుంబాలకు రూ.రెండు లక్షల చొప్పున అందించినట్టు తెలిపారు. సభ్యుల ఇన్సూరెన్స్ కోసం రూ.100 కోట్లను బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం ద్వారా చెల్లించిందని తెలిపారు. ఆయా వర్గాల వారీ కోసం కూడా బీమా పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ 60 లక్షల మంది సభ్యుల కోసం 2023-24 ఏడాదికి రూ.25.54 కోట్లు ప్రీమియం చెల్లించిందని తెలిపారు.

# 21 నుంచి డిగ్రీ ఖాళీ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

- 25 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- షెడ్యూల్ విడుదల

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి డిగ్రీ కాలేజీల్లో మిగిలిపోయిన ఖాళీ సీట్ల భర్తీకి ప్రత్యేక కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 21 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ శనివారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఇంట్రా కాలేజీ రెండో విడతకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని తెలిపారు. 21న అందుకు సంబంధించిన సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఈనెల 21 నుంచి 24 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు రూ.400 చెల్లించాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకుని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయని వారు, రిజిస్ట్రేషన్ చేసుకున్నా ఇప్పటి వరకు సీట్లు పొందనివారు, సీట్లు కేటాయించినా కాలేజీల్లో చేరని వారు అర్హులని వివరించారు. ఈనెల 21 నుంచి 25 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులు (వికలాంగులు, సీఏపీ, ఎన్‌సీసీ, ఎక్స్‌ట్రా కరిక్యులర్ ఆక్టివిటీస్) అభ్యర్థులకు ఈనెల 25న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 29న సీట్లు కేటాయిస్తామని తెలిపారు. అదేనెల 29, 30 తేదీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఆయా తేదీల్లోనే కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

**3 నుంచి స్పాట్ అడ్మిషన్లు**

వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో ప్రయివేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలతోపాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరేందుకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందని లింబాద్రి, వాకాటి కరుణ తెలిపారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం

- 'ఇండియా'తో బిజెపి ఆగడాలకు చెక్
- అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, అణగారిన వర్గాల హక్కులకు నష్టం కలిగించే విధానాలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైన సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే అధ్యక్షోపన్యాసం చేశారు. గత తొమ్మిదన్నరేళ్లుగా కేంద్రంలో బిజెపి అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేకవిధానాలను ఆయన ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. దేశంలో అంతర్గత సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు.ద్రవ్యోల్బణం పెరిగి నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయని, పేదలకు బతుకు భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతులు, కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మణిపూర్ మారణకాండ భారతదేశ లౌకిక, అభ్యుదయ విధానాలను ప్రశ్నిస్తోందని అసహనం వ్యక్తంచేశారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో అసమానతలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకర స్థితిలో ఉందని, జాతీయ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు ప్రధాని మోడీ దోచిపెడుతున్నారని చెప్పారు. వరదలు, కరువు, ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయిన ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫమైందన్నారు. విపక్షాలపై బిజెపి కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. 27 పార్టీలతో ఏర్పడిన ఇండియా వేదిక బిజెపి నిరంకుశవిధానాలను అడ్డుకుంటుందని స్పష్టంచేశారు.

**తెలంగాణలో భారీ కుంభకోణాలు : పవన్ ఖేరా**

తెలంగాణలో అన్నీ పెద్ద కుంభకోణాలే వినిపిస్తున్నాయని ఏఐసిసి అధికార ప్రతినిధి పవన్ ఖేరా అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ విమర్శలపై స్పందించారు. కెసిఆర్ కుమార్తె కవితను ఇడి విచారణకు ఎందుకు పిలిచింది? ధైర్యంగా ముందుకు వస్తే అన్ని కుంభకోణాల గురించి మాట్లాడదామని సూచించారు.

## వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సాగినదే సాయుధ పోరాటం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగినదే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్ గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం సభ నిర్వహించారు. ఈ సభలో డీజీ నర్సింహారావు మాట్లాడుతూ.. సాయుధ పోరాటంతో సంబంధం లేని వారు నేడు ఇష్టానుసారంగా మాట్లాడుతు న్నారన్నారు. చరిత్రను వక్రీకరించే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలో జాతి, కులం, మతం, ప్రాంతానికి అతీతంగా నిజాం నవాబుకు వ్యతిరేకంగా నిర్వహించిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం అని గుర్తు చేశారు. ఇంతటి పోరాటాన్ని బీజేపీ, దాని పరివారం కేవలం ముస్లిం రాజుకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంగా అభివర్ణిస్తున్నాయని విమర్శించారు. ఈ పోరాటానికి బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటంలో కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో అమరులైన వారందరికీ నివాళి అర్పించాల్సిన అవసరం ఉందన్నారు. నాటి చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

# నేడు కాంగ్రెస్ విజయ భేరీ సభ

- 50 ఎకరాల్లో సభ ప్రాంగణం, వంద ఎకరాల్లో పార్కింగ్, ఐదు ఎకరాల్లో మూడు సభావేదికలు
- 700 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- టిపిసిసి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో కాంగ్రెస్ నిర్వహించే విజయభేరి సభ వేదిక కాంగ్రెస్ చరిత్రలోనే నిలిచిపోనుంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో సిడబ్ల్యూసి, ఎఐసిసి సభ్యులు ఒకే వేదికపై కూర్చున్న సందర్భాలు లేవు. ఈ అద్భుత ఘట్టానికి రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో నిర్వహించే విజయభేరి సభ వేదిక కానుంది. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, యువ నేత రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఒకే వేదికపై కన్పించనున్నారు. సుమారు 50 ఎకరాల్లో సభ ప్రాంగణం, వంద ఎకరాల్లో పార్కింగ్, ఐదెకరాల్లో మూడు సభావేదికలు ఏర్పాటు చేశారు. టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు భారీ సంఖ్యలో జనసమీకరణ చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అగ్ర నాయకులు సమాయత్తం చేశారు. ఈ సభ వేదికగా ఆరు గ్యారంటీలను సోనియా గాంధీ ప్రకటించనున్నారు. అవి ఏంటివి అనే దానిపై రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సిడబ్యుసి నేతలతో పాటు నలుగురు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, పిసిసి అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు ఇప్పటికే నగరానికి చేరుకున్నారు. సిడబ్ల్యుసి సమావేశాలకు హాజరైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్య నేతలకు శంషాబాద్ విమానాశ్రయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎఐసిసి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఇతర సీనియర్ నాయకులు ఘనస్వాగతం పలికారు.

**5 ఎకరాల్లో వేదిక.. 500 మందికి అవకాశం**

సభ ప్రాంగణంలో ప్రధానంగా మూడు వేదికలు ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికపై సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక సహా హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భగేట్‌తో పాటు 84 మంది సిడబ్ల్యుసి సభ్యులు, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కూర్చుంటారు. మూడు వేదికలపై సుమారు 500 మందికిపైగా ముఖ్య నేతలు ఉంటారు.

**700 మందితో బందోబస్తు**

సభ ప్రాంగణం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సభకు కాంగ్రెస్ ముఖ్య నేతలంతా హాజరు కానుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆ సభా ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తుక్కుగూడకు వచ్చి, వెళ్లే నాలుగు ప్రధాన రహదారులపై భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముగ్గురు డీసీపీలు, ఐదుగురు అదనపు డీసీపీలు, ఎనిమిది మంది డీఎస్పీలు, 27 మంది సీఐలు, 61 మంది ఎస్ఐలు, 600 మంది కానిస్టేబుల్స్ విధులు నిర్వహించనున్నారు.

## సొంత భవనాన్ని పూర్తిగా వాడుకోవాలి

- ఫిషరీస్ చైర్మన్ రవీందర్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో 'ఫిషరీస్ ఫెడరేషన్' నెలకొల్పిన మత్స్యదర్శిని కేంద్రాన్ని ఆ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ శనివారం సందర్శించారు. మత్స్యదర్శిని నిర్వహణకు సంబంధించిన వివరాలను ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గట్టుపల్లి సుజాత ఆయనకు వివరించారు. సెల్లార్‌తోపాటు రెండు అంతస్తుల్లో నిర్మించిన మత్స్యదర్శిని భవన సముదాయాన్ని చైర్మన్ తిరిగి పరిశీలించారు. ఆ భవనంలో నిరుపయోగంగా పడి ఉన్న మొదటి అంతస్తు భవనాన్ని వినియోగించుకుని అధునాతనమైన "రెస్టారెంట్"ను నిర్వహించేందుకు గల అవకాశాలను ఆయన పరిశీలించారు. బంజారాహిల్స్‌లో ఫిషరీస్ ఫెడరేషన్ ఆధీనంలో ఉన్న సొంత భవన సముదాయానికి మార్పులు చేర్పులు చేసి పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**In the court of the III Addl. Junior Civil Judge, Ananthapuramu**
**O.S.No: 315/2022**

**Between:**
Dasari Marenna ...plaintiff
V/S
Poola Reddi Sekhar ...Defendant

**Notice to Defendant.**

To
Poola Reddi SekharS/o P.Chinna gangulappa, D.No:201, Nacharam Uppal, R.R.District, Telangana State.

పై దావాలో ప్రతివాది హాజరు నిమిత్తము పై కోర్టు వారు 20-09-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు పై కనబరచిన కోర్టు నందు ఖుద్దున గానీ, లేక వకీలు ద్వారా హాజరై ఏమైన ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**అల్లు.నారాయణప్ప,**
అడ్వకేట్, అనంతపురం సెల్:9908616177

**Court Notice to Show Cause**
**(General Form)**
**(Sec 5 Lilmitation Act Petition)**
**In The Court Of The 1st Addl. Junior Civil Judge at Bhimavaram**
**I.A.No. 223/2022**
**in O.S.No. 165/2021**

***Petitioner /Plaintiff:***
Navundru Rajendra Prasad
Vs
***Respondents /Defendants:***
Akumarthi Lazar (Died) and Others
***Name and Address of the 6th Respondent /D-6:***
6) Akumarthi Suneetha, D/o. (Late) Akumarthi Lazar (D-1 Herein), Hindu, Female, Aged about 30 Yrs, Properties /Private Employee, C/o. Her Mother: Akumarthi Suseela, R/o. H.No.1-16-69/2, Flat No. 302, Vignan Omega Towers, Sai Nagar, Near St.Gabriel Schoo, Lothukunta, GHMC, Alwal, Malikjgiri, Ranga Reddy Dist., Rangareddy City Civil Courts DMC., Talangana State-500 015.

Whereas the Petitioner /Plaintiff herein has filed the above Petition to this Court Seeking to Condone the Delay of 150 Days in non filing of the accompanied L.R.Petition Consequent on Death of the above Deceased Akumarthi Lazar (D-1 Herein), who Died on 11-09-2021 Intestate in the above main suit. You are hereby warned to attend in this Court in person (or) by a Pleader duly instructed on the day of **25-09-2023 at 10:30 A.M.** (in the fore-noon) to show cause against the application, failing wherein in the said application will be heard and determined Ex-Parte.

**By Order Of The Court : 24-08-2023**
**Y.V.BHADRAM**
**KOPPADA PRASAD**
Advocates, Bhimavaram-1, W.G.Dist., A.P.State.

**Court Notice to Show Cause**
**(General Form)**
**(Sec 5 Lilmitation Act Petition)**
**In The Court Of The 1st Addl. Junior Civil Judge at Bhimavaram**
**I.A.No. 223/2022**
**in O.S.No. 165/2021**

***Petitioner /Plaintiff:***
Navundru Rajendra Prasad
Vs
***Respondents /Defendants:***
Akumarthi Lazar (Died) and Others
***Name and Address of the 5th Respondent /D-5:***
5) Akumarthi Sunil Varma, S/o. (Late) Akumarthi Lazar (D-1 Herein), Hindu, Male, Aged about 32 Yrs, Properties /Private Employee, R/o. D.No. 1-20-310/3-G-Floor, Venkatapuram, Tirumalagiri, Hyderabad-15, Cell No.: 95050 38567, Hyderabad City Civil Courts DMC, Talangana State-500 015.

Whereas the Petitioner /Plaintiff herein has filed the above Petition to this Court Seeking to Condone the Delay of 150 Days in non filing of the accompanied L.R.Petition Consequent on Death of the above Deceased Akumarthi Lazar (D-1 Herein), who Died on 11-09-2021 Intestate in the above main suit. You are hereby warned to attend in this Court in person (or) by a Pleader duly instructed on the day of **25-09-2023 at 10:30 A.M.** (in the fore-noon) to show cause against the application, failing wherein in the said application will be heard and determined Ex-Parte.

**By Order Of The Court : 24-08-2023**
**Y.V.BHADRAM**
**KOPPADA PRASAD**
Advocates, Bhimavaram-1, W.G.Dist., A.P.State.

**Court Notice to Show Cause**
**(General Form)**
**(Sec 5 Lilmitation Act Petition)**
**In The Court Of The 1st Addl. Junior Civil Judge at Bhimavaram**
**I.A.No. 223/2022**
**in O.S.No. 165/2021**

***Petitioner /Plaintiff:***
Navundru Rajendra Prasad
Vs
***Respondents /Defendants:***
Akumarthi Lazar (Died) and Others
***Name and Address of the 4th Respondent /D-4:***
4) Akumarthi Anil Varma, S/o. (Late) Akumarthi Lazar (D-1 Herein), Hindu, Male, Aged about 35 Yrs, Properties /Private Employee, R/o. D.No. 1-20-310/3-G-Floor, Venkatapuram, Tirumalagiri, Hyderabad-15, Cell No.: 95050 38567, Hyderabad City Civil Courts DMC, Talangana State-500 015.

Whereas the Petitioner /Plaintiff herein has filed the above Petition to this Court Seeking to Condone the Delay of 150 Days in non filing of the accompanied L.R.Petition Consequent on Death of the above Deceased Akumarthi Lazar (D-1 Herein), who Died on 11-09-2021 Intestate in the above main suit. You are hereby warned to attend in this Court in person (or) by a Pleader duly instructed on the day of **25-09-2023 at 10:30 A.M.** (in the fore-noon) to show cause against the application, failing wherein in the said application will be heard and determined Ex-Parte.

**By Order Of The Court : 24-08-2023**
**Y.V.BHADRAM**
**KOPPADA PRASAD**
Advocates, Bhimavaram-1, W.G.Dist., A.P.State.

**Court Notice to Show Cause**
**(General Form)**
**(Or. 22 R-4 Of The C.P.C)**
**In The Court Of The 1st Addl. Junior Civil Judge at Bhimavaram**
**I.A.No. 224/2022**
**in O.S.No. 165/2021**
**(L.R.Petition Against The Deceased D-1)**

***Petitioner /Plaintiff:***
Navundru Rajendra Prasad
Vs
***Respondents /Defendants:***
Akumarthi Lazar (Died) and Others
***Name and Address of the 6th Respondent /D-6:***
6) Akumarthi Suneetha, D/o. (Late) Akumarthi Lazar (D-1 Herein), Hindu, Female, Aged about 30 Yrs, Properties /Private Employee, C/o. Her Mother: Akumarthi Suseela, R/o. H.No.1-16-69/2, Flat No. 302, Vignan Omega Towers, Sai Nagar, Near St.Gabriel Schoo, Lothukunta, GHMC, Alwal, Malikjgiri, Ranga Reddy Dist., Rangareddy City Civil Courts DMC., Talangana State-500 015.

Whereas the Petitioner /Plaintiff herein has filed tha above Petition to this Court Seeking to add the porposed Parties: Viz: L.Rs., of R-3 to R-6 herein (D-3 to D-6) of the above Deceased Akumarthi Lazar (D-1 herein), who Died on 11-09-2023 intestate as proper and necessary Parties thereby to amend the above Plaint, its accompanied Petition in I.A.No. 90/2021 its Petition Schedule etc., and to make necessary consequential amendements as urged in the above Petition consequent on the Death of the above said D-1 herein in the above main suit. You are hereby warned to attend in this Court in person (or) by a Pleader duly instructed on the day of **25-09-2023 at 10:30 A.M.** (in the fore-noon) to show cause against the application, failing wherein in the said application will be heard and determined Ex-Parte.

**By Order Of The Court : 24-08-2023**
**Y.V.BHADRAM**
**KOPPADA PRASAD**
Advocates, Bhimavaram-1, W.G.Dist., A.P.State.

**Court Notice to Show Cause**
**(General Form)**
**(Or. 22 R-4 Of The C.P.C)**
**In The Court Of The 1st Addl. Junior Civil Judge at Bhimavaram**
**I.A.No. 224/2022**
**in O.S.No. 165/2021**
**(L.R.Petition Against The Deceased D-1)**

***Petitioner /Plaintiff:***
Navundru Rajendra Prasad
Vs
***Respondents /Defendants:***
Akumarthi Lazar (Died) and Others
***Name and Address of the 5th Respondent /D-5:***
5) Akumarthi Sunil Varma, S/o. (Late) Akumarthi Lazar (D-1 Herein), Hindu, Male, Aged about 32 Yrs, Properties /Private Employee, R/o. D.No. 1-20-310/3-G-Floor, Venkatapuram, Tirumalagiri, Hyderabad-15, Cell No.: 95050 38567, Hyderabad City Civil Courts DMC, Talangana State-500 015.

Whereas the Petitioner /Plaintiff herein has filed the above Petition to this Court Seeking to add the porposed Parties: Viz: L.Rs., of R-3 to R-6 herein (D-3 to D-6) of the above Deceased Akumarthi Lazar (D-1 herein), who Died on 11-09-2023 intestate as proper and necessary Parties thereby to amend the above Plaint, its accompanied Petition in I.A.No. 90/2021 its Petition Schedule etc., and to make necessary consequential amendements as urged in the above Petition consequent on the Death of the above said D-1 herein in the above main suit. You are hereby warned to attend in this Court in person (or) by a Pleader duly instructed on the day of **25-09-2023 at 10:30 A.M.** (in the fore-noon) to show cause against the application, failing wherein in the said application will be heard and determined Ex-Parte.

**By Order Of The Court : 24-08-2023**
**Y.V.BHADRAM**
**KOPPADA PRASAD**
Advocates, Bhimavaram-1, W.G.Dist., A.P.State.

**Court Notice to Show Cause**
**(General Form)**
**(Or. 22 R-4 Of The C.P.C)**
**In The Court Of The 1st Addl. Junior Civil Judge at Bhimavaram**
**I.A.No. 224/2022**
**in O.S.No. 165/2021**
**(L.R.Petition Against The Deceased D-1)**

***Petitioner /Plaintiff:***
Navundru Rajendra Prasad
Vs
***Respondents /Defendants:***
Akumarthi Lazar (Died) and Others
***Name and Address of the 4th Respondent /D-4:***
4) Akumarthi Anil Varma, S/o. (Late) Akumarthi Lazar (D-1 Herein), Hindu, Male, Aged about 35 Yrs, Properties /Private Employee, R/o. D.No. 1-20-310/3-G-Floor, Venkatapuram, Tirumalagiri, Hyderabad-15, Cell No.: 95050 38567, Hyderabad City Civil Courts DMC, Talangana State-500 015.

Whereas the Petitioner /Plaintiff herein has filed the above Petition to this Court Seeking to add the porposed Parties: Viz: L.Rs., of R-3 to R-6 herein (D-3 to D-6) of the above Deceased Akumarthi Lazar (D-1 herein), who Died on 11-09-2023 intestate as proper and necessary Parties thereby to amend the above Plaint, its accompanied Petition in I.A.No. 90/2021 its Petition Schedule etc., and to make necessary consequential amendements as urged in the above Petition consequent on the Death of the above said D-1 herein in the above main suit. You are hereby warned to attend in this Court in person (or) by a Pleader duly instructed on the day of **25-09-2023 at 10:30 A.M.** (in the fore-noon) to show cause against the application, failing wherein in the said application will be heard and determined Ex-Parte.

**By Order Of The Court : 24-08-2023**
**Y.V.BHADRAM**
**KOPPADA PRASAD**
Advocates, Bhimavaram-1, W.G.Dist., A.P.State.

# ఎమ్మెల్యేలు, మంత్రుల కార్యాలయాల ముట్టడి

- ఉధృతమైన అంగన్‌వాడీల సమ్మె
- ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి.. ఉద్రిక్తత
- పలుచోట్ల అరెస్టులు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

కనీస వేతనాలు, చట్టపరమైన హక్కుల సాధన, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఉధృత రూపం దాల్చింది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు. ఖమ్మం కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పలు చోట్ల నేతలు, అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేశారు.

సిఐటియు, ఎఐటియుసి జెఎసి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ ధర్నాచౌక్‌లో నుంచి జిల్లా కలెక్టరేట్ ప్రధాన ముఖద్వారం వరకు ప్రదర్శనగా చేరుకొని బైటాయించారు. కార్యాలయం ప్రధాన ద్వారం ఎక్కి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట, వాగ్వివాదం చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం ఐదుగురిని కలెక్టర్ ప్రియాంక అలాతో మాట్లాడించేందుకు తీసుకెళ్లారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు.. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టే ప్రయత్నం మానుకోవాలని కోరారు. సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పీడీ విజేత అంగన్‌వాడీల వద్దకు వచ్చి.. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, ఇప్పటికైనా సెంటర్లకు వెళ్లాలని సూచించడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకూ కేంద్రాలను తెరిచేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, అధ్యక్షులు బ్రహ్మాచారి, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ మద్దతు తెలిపారు. శేరిలింగంపల్లి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు తరలిస్తున్న వంట సామాగ్రి, బలామృత ప్యాకెట్లను అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ యూనియన్ టీచర్లు, ఆయాలు, సిఐటియు జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో చేపట్టిన సమ్మెకు బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మద్దతు తెలిపారు.

అంగన్‌వాడీలు ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట వంటావార్పు చేపట్టారు. దహెగాం, ముధోల్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో డీసీఎంఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కాన్వాయ్‌ని అంగన్‌వాడీ ఉద్యోగులు అడ్డుకుని మంత్రికి వినతిపత్రం అందజేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు.

## మెడికల్ కాలేజీలకు పాలనా అనుమతులు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటులో భాగంగా మరో ఎనిమిది మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు శనివారం వైద్యారోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కాలేజీల నిర్మాణానికి రూ.1,447 కోట్లు ఖర్చు చేయనున్నది. ఈ నిధులతో నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా కాలేజీలు, ల్యాబులు, సెమినార్ హాళ్లు, అనుబంధ ఆస్పత్రి భవనాలు, హాస్టల్ భవనాల నిర్మాణం, ఇతర వసతులను కల్పించనున్నారు. గద్వాల, నర్సంపేట్ (వరంగల్), యాదాద్రిలో నిర్మించే కాలేజీలకు రూ. 183 కోట్ల చొప్పున, కుత్బుల్లాపూర్ (మేడ్చల్ -మల్కాజ్‌గిరి)కు రూ.182 కోట్లు, నారాయణ్‌పేట్, ములుగు, మెదక్‌లో నిర్మించే కాలేజీలకు రూ.180 కోట్ల చొప్పున, మహేశ్వరంకు రూ.176 కోట్లు కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ హబ్‌గా అవతరించిందని తెలిపారు.

## ఆ ప్రాజెక్టుతో ఎకరమైనా తడిసిందా?

- వైఎస్ షర్మిల

**ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో ఒక్క ఎకరమైనా తడిసిందా? అని వైఎస్‌ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణలో ఏ ఒక్కరి దూప తీరలేదని తెలిపారు. సిఎం కెసిఆర్ స్విచ్ వేస్తేనే పాలమూరు పచ్చబడ్డదా? అని ప్రశ్నించారు. పూర్తిగాని ప్రాజెక్టుతో ఎన్నికల రాజకీయం చేయొద్దని హితవు పలికారు. ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే కెసిఆర్ జిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు.మోడీతో ద్యూయేట్లు పాడుకుంటున్నప్పుడు అనుమతులు ఎందుకు తెచ్చుకోలేక పోయారో సమాధానం చెప్పాలని నిలదీశారు.

## గురుకుల విద్యార్థి అదృశ్యం.. ఆత్మహత్య

- ఆరు రోజుల తర్వాత మృతదేహం లభ్యం

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

ఆరు రోజుల కిందట అదృశ్యమైన సింగూరు గురుకుల విద్యార్థి మృతదేహం శనివారం లభ్యమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం అక్సాన్‌పల్లి గ్రామానికి చెందిన భార్గవ్‌ప్రసాద్ పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. ఈ నెల 11న ఎవరికీ చెప్పకుండా పాఠశాల నుంచి బయటకు వెళ్లారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ రామకృష్ణ విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు. వారు ఎక్కడ వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం ఉదయం ఇంటి వెనకాల నుంచి దుర్వాసన వస్తుండటంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించగా.. భార్గవ్ ప్రసాద్ మృతదేహం లభించింది. పాఠశాలలో ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు, నాసిరకం కూరగాయలతో అన్నం పెడుతున్నారని భార్గవ్ పలుమార్లు తండ్రికి చెప్పారు. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అక్కడే ఉండి చదువుకోవాలని తండ్రి చెప్పడంతో.. మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ స్పందిస్తూ గతనెల 13న భార్గవ ప్రసాద్‌కు జ్వరం వచ్చిందన్నారు. వెంటనే తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడితే.. కొన్ని రోజులపాటు ఇంటికి తీసుకెళ్లారని చెప్పారు. సెప్టెంబర్ 1న తిరిగి పాఠశాలకు తీసుకొచ్చారన్నారు. వచ్చిన కొన్ని రోజులకే టిసి కావాలంటూ భార్గవ్ పట్టుబట్టాడని, టిసి ఇవ్వడం కుదరదని చెప్పడంతో ఎవరికీ చెప్పకుండా పాఠశాల నుంచి వెళ్లిపోయాడన్నారు. భోజన విషయంలో ఎప్పుడో ఒకసారి పొరపాట్లు జరుగుతుంటాయని, కానీ పిల్లలకు నాణ్యమైన భోజనాన్నే అందిస్తామని ప్రిన్సిపాల్ వివరించారు.

## రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి

- జెడి కార్యాలయం వద్ద గొర్రెలు, మేకల పెంపకందారుల ధర్నా

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

గొర్రెలు, మేకల పెంపకందారులకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నాయకులు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చలకూర శ్రీను, నాయకులు మల్లెబోయిన లింగయ్య మాట్లాడుతూ.. రెండో విడతలో గొర్రెల పంపిణీ ఇంకా చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిడి కట్టిన గొర్రెలు, మేకల పెంపకం దారులందరికీ వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, గ్రామాల్లో రాజకీయ ప్రమేయంతో యూనిట్లు పంచుతున్నారని ఆరోపించారు. తూతూ మంత్రంగా ఒకటి, రెండు యూనిట్లు పంచి అందరికీ ఇచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ జెడికి మెమోరాండం అందజేశారు. జెడి స్పందిస్తూ.. ఎన్నికలు రాకముందే డిడి కట్టిన గొర్రెల పెంపకం అందరికీ గొర్రెలు పంచే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల, పెంపకందారుల సంఘం నాయకులు రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

- సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు తీసుకోవాలి
- సిఎం కెసిఆర్‌కు తమ్మినేని లేఖ

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. వారు చేస్తున్న సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు వారి సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు గత 45 ఏండ్లుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తున్నారని వివరించారు. పేద ప్రజలకు వివిధరకాల సేవలందిస్తున్నారని తెలిపారు. వారందరూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద మహిళలని పేర్కొన్నారు. నేటికీ కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి చట్టబద్ధ సౌకర్యాలకు నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గత నెల 18న అంగన్‌వాడీ ఉద్యోగ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామంటూ నిర్దిష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు రూ.లక్ష, మినీ టీచర్లు, హెల్పర్లకు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పెన్షన్, ఈఎస్ఐ వంటి వాటికి సంబంధించి ఎలాంటి స్పందన లేకపోవడంతో విధిలేక సమ్మెకు దిగారని పేర్కొన్నారు. కావున అంగన్‌వాడీ ఉద్యోగుల విషయంలో సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని ప్రధానమైన డిమాండ్ల పరిష్కారంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలనీ, సమ్మెను విరమింపజేయాలని కోరారు.

### ప్రధానమైన డిమాండ్లు :

**1 అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.**
**2 కనీస వేతనం రూ.26 వేలివ్వాలి.**
**3పెన్షన్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు కల్పించాలి.**
**4 ఉద్యోగ విరమణ సమయంలో టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ. ఐదు లక్షలు చెల్లించాలి.**
**5రిటైర్మెంటు వయస్సును 60 ఏండ్లుగా నిర్ణయించాలి.**
**6 ఐసీడీఎస్ పథకానికి నిధులు పెంచి మరింత బలోపేతం చేయాలి.**

## హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- 50 మంది విద్యార్థినులకు అస్వస్థత

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

బాలికల వసతి గృహంలో మూడు రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని చెప్పినా నిర్వాహకులు పట్టించు కోక పోవడంతో విద్యార్థినులు ఒక్కొక్కరుగా అస్వస్థతకు గురయ్యారు. దాంతో వారిని పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని బిసి బాలికల వసతి గృహంలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. మంచాల మండల కేంద్రంలోని బిసి బాలికల వసతి గృహంలో 3 నుంచి 10వ తరగతి వరకు 96 మంది విద్యార్థులు ఉంటున్నారు. మూడు రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థినులు హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్ సరిత, వర్కర్ల దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోలేదు. శనివారం ఉదయం అదే విధంగా అన్నం లో పురుగులు రావడంతో ఆకలితో కొంతమంది విద్యార్థిను లు తినగా, మరికొంత మంది భోజనాన్ని పక్కకు పడేశారు. పురుగుల అన్నం తిన్న విద్యార్థులు ఒక్కొక్కరుగా వాంతులు చేసుకున్నారు. పాఠశాలలో ప్రార్థన సమయానికి హాస్టల్ విద్యార్థినులు వెళ్లకపోవడంతో ఉపాధ్యాయులు హాస్టల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. గేటు బయట ఉన్న కొందరు విద్యార్థినులను ప్రశ్నించగా.. మూడు రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని, ఆ అన్నం తిన్న కొందరు వాంతులు చేసుకుంటున్నారని చెప్పారు. దాంతో అస్వస్థతకు గురైన 25 మంది విద్యార్థినులను ఉపాధ్యాయులు తమ కార్లలో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారందరికీ చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. మంచాల ప్రభుత్వాధి కారు లు హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్ విద్యార్థినులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తనమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. కాగా, విద్యార్థినుల అస్వస్థతకు కలుషిత ఆహారమే కారణం అని, ఇందుకు హాస్టల్ వార్డెనే బాధ్యురాలని, ఆమెపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

## 'మైనంపల్లి'పై ఆరా..!

- పార్టీలో ఉంటారా..? వీడతారా..?
- సమాచార సేకరణలో బిఆర్‌ఎస్ శ్రేణులు
- ఇంకా నిర్ణయం ప్రకటించని ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఆరా తీస్తున్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో ఉంటారా..? పార్టీని వీడతారా..? ఏ పార్టీలో చేరుతారు..? ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారు..? అనే విషయాలను ఎమ్మెల్యే అభ్యర్థులు, ఇతర చోటా, మోటా నాయకులు సమాచారం తెలుసుకుంటున్నారు. తిరిగి పార్టీలోనే కొనసాగితే ఓ లెక్క.. పార్టీ మారితే మరో లెక్క అన్నట్టు అధికార పార్టీకి చెందిన లీడర్లు లెక్కలేసుకుంటున్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సస్పెన్స్‌కు ఇప్పట్లో తెర పడేలా కనిపించడం లేదు. దాదాపు 20 రోజుల నుంచి నిత్యం ఆయన గురించి ఏదో వార్త మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉంది. మంత్రి హరీశ్‌రావుపై హాట్ కామెంట్స్ చేసిన నాటి నుంచి నేటి వరకు మైనంపల్లి గురించే చర్చ జరుగుతోంది. మైనంపల్లి మాత్రం వారం, పది రోజులు అంటూ కాలం వెళ్లదీస్తున్నారు తప్పితే నిర్ణయం ప్రకటించడం లేదు. ఇక బిఆర్‌ఎస్ అధిష్టానం కూడా మైనంపల్లిపై ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అటు మైనంపల్లి, ఇటు బిఆర్‌ఎస్ అధిష్టానం ఇద్దరూ నిర్ణయాలు ప్రకటించకపోవడంతో పార్టీ క్యాడర్ అయోమయంలో పడింది. మైనంపల్లి వైపు ఉండాలా..? అధిష్టానం వైపు ఉండాలో తేల్చుకోలేక శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. మైనంపల్లి పార్టీ మారితే ఆయనతో వెళ్లాలా..? లేక పార్టీలోనే కొనసాగాలా..? అని క్యాడర్ ఆలోచనలో పడింది.

### ప్రజాప్రతినిధుల ఆరా..

మైనంపల్లి అడుగులు ఎటు వైపు వేస్తారో..? అని చాలా మంది ఎదురు చూస్తున్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోనూ సిట్టింగ్ ఎమ్మెల్యేలందరూ బిఆర్‌ఎస్ వారే ఉండడంతో మైనంపల్లి పార్టీలోనే కొనసాగుతారా..? పార్టీ మారుతారా..? అంటూ పార్టీ శ్రేణులు, క్యాడర్, చోటా, మోటా లీడర్లను అడిగి తెలుసుకుంటున్నారు. ఆయన పార్టీ మారితే తమ నియోజకవర్గాలపై ఏమైనా ప్రభావం ఉంటుందా..? అని ఆలోచిస్తున్నట్టు చర్చ వినిపిస్తోంది. మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరితే తమపై ఎంత ప్రభావం ఉంటుంది..? బీజేపీలో చేరితే ఎంత ప్రభావం చూపుతారు.? అని లెక్కలేసుకుంటున్నారు.

### నిర్ణయం ప్రకటించని మైనంపల్లి

ఎమ్మెల్యే మైనంపల్లి ఇంకా తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించలేదు. ఇప్పటికే రెండు సార్లు తన నిర్ణయాన్ని వాయిదా వేసిన మైనంపల్లి, ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగే బహిరంగ సభలో కాంగ్రెస్‌లో చేరేలా కూడా కనిపించడం లేదు. మంత్రి కెటిఆర్‌తో భేటీకి ఆవకాశం ఉన్నా.. సిఎం కెసిఆర్‌ను కలిసి స్పష్టమైన హామీ తీసుకున్న తర్వాతే నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే బిఆర్‌ఎస్ అధిష్టానానికి ఈ సమాచారం చేరినట్టు తెలుస్తోంది. సిఎం కెసిఆర్ మైనంపల్లితో భేటీ అవుతారా..? లేక లైట్ తీసుకుంటారో..? అనే విషయం త్వరలోనే తేలనుంది. సిఎం కెసిఆర్‌తో భేటీ తర్వాత స్పష్టమైన హామీ రాకపోతే పార్టీ మారే యోచనలో మైనంపల్లి ఉన్నట్టు సమాచారం.

### మల్కాజిగిరిలో సంక్షేమ పథకాలు నిలిపివేత..!

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పార్టీ మారుతున్నారనే ఊహాగానాలు ఊపందుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపేసినట్టు సమాచారం. బిసిబంధు, మైనార్టీ బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, దళితబంధు రెండో విడత దరఖాస్తుల సేకరణ ఇలా పథకాలన్నింటికీ బ్రేక్ వేసినట్టు తెలుస్తోంది. సర్కార్, ఎమ్మెల్యే మధ్య వార్‌కు మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు బలవుతున్నారు.

## 'నాటకాలాడొద్దు.. తమాషాలు చేయొద్దు'

- అంగన్‌వాడీలపై ఎమ్మెల్యే భాస్కర్‌రావు అనుచిత వ్యాఖ్యలు
- ఆగ్రహం వ్యక్తం చేసిన అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

'నాటకాలు ఆడొద్దు.. తమాషాలు చేయొద్దు.. వినమ్మా వినూ' అంటూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అంగన్‌వాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించా లంటూ శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అప్పుడే అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే భాస్కరరావును కలిసి అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అంగన్‌వాడీలు కోరగా.. 'ఆగమ్మ ఆగు.. నాటకాలాడొద్దు.. తమాషాలు చేయొద్దు.. వినమ్మ వినూ.. ఇదంతా నా దగ్గర నడవదు.. రైతు బంధు కావాలి, రైతు బీమా కావాలి, రుణమాఫీ కావాలి, పెన్షన్ కావాలి. ముఖ్యమంత్రికి అంతా తెలుసు. ఎవరికి ఏమి చేయాలో ఆయనే చేస్తారు. సంబంధిత మంత్రి ద్వారా అన్ని వివరాలు తెలుసుకుంటున్నా రు..' అంటూ వ్యాఖ్యా నించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే.. అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైందని కాదని, తాము ప్రతి ఎన్నికలోనూ కీలకంగా పని చేశామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము నాటకాలు ఆడటం లేదని, మా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం తమ దగ్గరికి ఎలా వస్తారో చూస్తామని హెచ్చరించారు.

## బిజెపి విధానాలను తిప్పికొట్టాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- బోడకొండ ఖిల్లాను సందర్శించిన సిపిఎం బృందం

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ అన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఎల్లమ్మతండా గ్రామానికి చెందిన గునుకుల మల్లయ్య, గునుకుల సోమయ్యను బోడకొండ ఖిల్లాపై నైజాం రజాకార్లు సజీవ దహనం చేశారు. ఆ ప్రాంతాన్ని శనివారం సిపిఎం బృందం సందర్శించింది. అనంతరం మీడియా సమావేశంలో నేతలు మాట్లాడుతూ.. పన్ను శిస్తులకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేస్తున్న గునుకుల మల్లయ్య, సోమయ్యను రజాకార్లు బోడకొండ గుట్టపైకి తీసుకెళ్లి అతిదారుణంగా సజీవ ఖననం చేశారని తెలిపారు. తర్వాత ప్రజలంతా ఏకమై రజాకార్ల మూకలతో పోరాటం సాగించారని గుర్తు చేశారు. రాచకొండ కేంద్రంగా కామ్రేడ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని రాజకీయ పార్టీలు నేడు తమ రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. నాడు నిజాంకు వ్యతిరేకంగా పోరాడింది కేవలం కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని తెలిపారు. మూడు వేల గ్రామాలకు నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి లభించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ పోరాటానికి మతం రంగు పూసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసింది కమ్యూనిస్టులే..

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగం చేశారని, ఈ ప్రాంత ప్రజలను వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను సిపిఎం ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ పట్టణంలోని భీంభవన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సిపిఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి.రాంచందర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో చుక్క రాములు ప్రసంగించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు, రైతులు, ప్రజలు నైజాం రజాకార్లు, జాగీర్దారులు, జమీందారులు, భూస్వాముల గూండాల చేతిలో బలయ్యారని గుర్తు చేశారు. అనేక మంది జైల్లో బంధించబడ్డారన్నారు. ఇంతకంటే మహోన్నతమైన పోరాటం భారతదేశంలో ఎక్కడా జరగలేదని వివరించారు. సాయుధ తెలంగాణ పోరాటం ఫలితంగా మూడు వేల గ్రామాల్లో భూమిలేని పేదలందరికీ భూమిని పంచి వెట్టిచాకిరీ, దోపిడీ నుంచి విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అంటే ముస్లింలకు హిందువులకు మధ్య జరిగిన పోరాటం కాదన్నారు. దోపిడీకి, అన్యాయానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తోందన్నారు. బిజెపి ఏరోజూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన లేదని చెప్పారు. కమ్యూనిస్టుల కారణంగానే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. బీజేపీవాదులు ఆంగ్లేయులకు బానిసలుగా ఉన్నారన్నారు. నేటికీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంపై మువ్వల జెండా ఎగరదన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకునే రాజకీయం బిజెపి ప్రభుత్వం ప్రారంభించిందని విమర్శించారు. ఈ విధానాన్ని ప్రజలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్, ఫిట్‌మెంట్ అందించాలి

- కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐఆర్ ఫిట్‌మెంట్ అందించి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఐఆర్, ఫిట్‌మెంట్ సాధనకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంగ్రామ సభ శనివారం జరిగింది. ఈ సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిన సుమారు 40 వేల మంది, అవుట్‌సోర్సింగ్ విధానంలో సుమారు 90 వేల మంది పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తామని వాగ్దానం చేసి నేటికీ క్రమబద్ధీకరించకుండా అన్యాయం చేస్తోందన్నారు. లక్షా ముప్పై వేల మందికిపైగా ఉన్న ప్రభుత్వ అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీవేజ్ తదితర సిబ్బందిని దశల వారీగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించి కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనం చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. సెప్టెంబర్ 20 నుంచి 30 వరకు ఉమ్మడి జిల్లాల ఫెడరేషన్ సదస్సులు, అక్టోబర్ 1 నుంచి 5 వరకు డిమాండ్ బ్యాడ్జీలు, లంచ్ అవర్ డెమోన్‌స్ట్రేషన్‌లు, అక్టోబర్ 12, 13 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 15లోపు డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెతో సమరశీల కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జె.వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాల్లో ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, ఎన్ఎంఆర్ తదితర వర్కర్లకు ప్రాముఖ్యతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, కృష్ణారెడ్డి, పద్మశ్రీ, కుమార్, మధు సోమన్న, సాంబయ్య, సురేష్, జనమా, పదీష్, సుమిత్ర, జగదీష్, విజయవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

- తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, దున్నేవారికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమునిస్టులది.. దీనికి మతం రంగు వేయడానికి బిజెపి చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంటలోని చింతలపూరి రాంరెడ్డి విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చింతలపూరి రాంరెడ్డి పాత్ర గొప్పదని చెప్పారు. సాయుధ పోరాటంలో రామిరెడ్డిని ఎదిరించలేక రజాకార్లు దొంగచాటుగా హత్య చేశారన్నారు. హిందూ భూస్వాములు, ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతులను చిత్రహింసలు పెట్టారని.. ఆ సమయంలో కులమతాలకతీతంగా ప్రజలను సాయుధులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని వివరించారు. ఆనాటి పోరాట ఘటనలకు, బిజెపి మతం రంగు వేయాలని చూస్తోందని, కుటిల యత్నాలను మానుకుని ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని చెప్పారు. ముందుగా చింతలపూరి రాంరెడ్డి విగ్రహం వద్దకు భారీ ప్రదర్శన నిర్వహించారు. రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్‌గౌడ్, సభ్యులు బబ్బూరి పోశెట్టి, మండల కార్యదర్శి బబ్బూరి శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి హీర్లపల్లి ముత్యాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు రవి, కొండ భిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.